# సీఎం రాకతో ఇందూరు గులాబీమయం




సీఎం కేసీఆర్‌ను చూసి కేరింతలు కొడుతున్న యువత



సింగర్స్, కళాకారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

ఖలీల్‌వాడి, అక్టోబర్ 15 : జిల్లాకేంద్రంలోని జీజీ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైంది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సీఎం రాకతో నగరమంతా గులాబీమయమైంది. నగరంలోని బైపాస్ రోడ్డు వద్ద సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత కటౌట్లు, భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సభలో యువత కేసీఆర్ ప్లకార్డులతో కేరింతలు కొడుతూ, డ్యాన్సులు చేస్తూ సభలో సందడి చేశారు. సభా వేదికపై కళాకారుల ఆటాపాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి. సీఎం కేసీఆర్ హెలికాప్టర్ సభా ప్రాంగణంలోకి రాగానే ప్రజలు కేరింతలు కొట్టారు. సీఎం సభలోకి అడుగుపెట్టగానే జై కేసీఆర్, కేసీఆర్ జిందాబాద్ నినాదాలు చేశారు.



సభలో డ్యాన్స్ చేస్తున్న కార్యకర్త




సభా వేదికపై కళాకారుల ఆటాపాట



కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న యువకులు



**బీఆర్ఎస్** అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా నగరంలోని బోధన్ రోడ్డులో ఉన్న సీఎం రోడ్డు, పురాణీ హవేలిలో బుధవారం రాత్రి రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోలో స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. బిగాలను స్థానిక నాయకులు, కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. నగరంలో తొమ్మిదేండ్లలో తాను చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు.

– ఖలీల్‌వాడి, నవంబర్ 15

## తమ్ముడిపై కత్తెరతో దాడి

నిజామాబాద్ క్రైం, నవంబర్ 15 : మద్యం మత్తులో ఉన్న ఓ అన్న తన తమ్ముడిపై కత్తెరతో దాడిచేసిన చేసిన ఘటన నగరంలోని నాందేవ్‌వాడలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాందేవ్‌వాడ ప్రాంతానికి చెందిన హనుమంతు మద్యానికి బానిసగా మారాడు. బుధవారం ఉదయం హనుమంతు తన తమ్ముడు భీమ్‌రావ్ ఇంటికి వచ్చాడు. వారి ఇద్దరి మధ్య డబ్బుల విషయంలో మాటామాట పెరిగి గొడవ జరిగింది. దీంతో మద్యం మత్తులో ఉన్న హనుమంతు అక్కడ ఉన్న కత్తెరతో భీమ్‌రావ్ కడుపులో పొడిచాడు. చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకోగా.. అదే కత్తెరతో హనుమంతు తనను తాను పొడుచుకున్నాడు. వారిద్దరికి రక్తస్రావం కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. స్థానికులు త్రీటౌన్ పోలీసులకు సమాచారం అందించగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికల సంబంధిత అంశాలపై నేరుగా ఫిర్యాదులు చేయవచ్చు

- బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల సాధారణ పరిశీలకుడు లలిత్‌సింగ్ నారాయణ సందు

ఖలీల్‌వాడి, నవంబర్ 15 : బోధన్, బాన్సువాడ శాసనసభ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అంశమైనా తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ఎన్నికల సాధారణ పరిశీలకుడు లలిత్ నారాయణసింగ్ సందు పేర్కొన్నారు. ఆయా సెగ్మెంట్లలో ఎన్నికలతో ముడిపడిన ఏవిషయమైనా తన దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. సెలవు దినాలలో మినహాయించి, అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు తాను బోధన్ పట్టణంలోని ఇరిగేషన్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు తనకు నేరుగా కలిసి ఫిర్యాదులు చేయవచ్చని, సలహాలు సూచనలు అందించవచ్చని తెలిపారు. నేరుగా కలిసేందుకు వీలుపడని వారు 8332021758 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# ఎన్నికల బరిలో 77 మంది

### ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

ఖలీల్‌వాడి, నవంబర్ 15 : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ బుధవారం ముగిసింది. దీంతో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల సంఖ్య తేలింది. జిల్లావ్యాప్తంగా ఎన్నికల బరిలో 77 మంది పోటీ చేయనున్నారు. సంబంధిత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఆర్మూర్ నియోజకవర్గంలో 26 నామినేషన్లకు 5 నామినేషన్లు రిజెక్ట్ కాగా.. 8 మంది అభ్యర్థులు విత్‌డ్రా చేసుకున్నారు. బోధన్‌లో 23 నామినేషన్లకు 8 నామినేషన్ రిజెక్ట్ కాగా.. ఒకరు విత్‌డ్రా చేసుకున్నారు. బాన్సువాడలో 19 నామినేషన్లకు 2 నామినేషన్లు రిజెక్ట్ కాగా.. 10 మంది ఉపసంహరించుకున్నారు. నిజామాబాద్ అర్బన్‌లో 31 నామినేషన్లకు 8 నామినేషన్లు రిజెక్ట్ కాగా.. ఇద్దరు అభ్యర్థులు విత్‌డ్రా చేసుకున్నారు. నిజామాబాద్ రూరల్‌లో 18 నామినేషన్లకు ఒకటి రిజెక్ట్ కాగా.. ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. బాల్కొండలో 11 నామినేషన్లకుగాను రెండు రిజెక్ట్ కాగా.. ఒక్కరు విత్‌డ్రా చేసుకున్నారు.

## విద్యార్థులకు విద్యనే నిధి

నిజామాబాద్ లీగల్, నవంబర్ 15 : విద్యార్థులకు విద్యనే నిధి అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్ సునీత కుంచాల అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవాసదన్‌లో విద్యార్థినులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను బుధవారం నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు విద్యార్థుల్లో ఆలోచనను పెంచుతాయని, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను బయటికి తీస్తాయని అన్నారు. చట్ట సంబంధిత విషయాల్లో విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించడానికి న్యాయసేవా సంస్థ ఎల్లవేళలా ముందుంటుందని అన్నారు.



జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాలతో విద్యార్థులు



గోడౌన్‌ను పరిశీలిస్తున్న వ్యయ పరిశీలకుడు శక్తి

## ఐఎంఎల్ గోడౌన్ పరిశీలన

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 15 : మాక్లూర్ మండలం మాదాపూర్‌లోని ఐఎంఎల్ (మద్యం నిల్వల) గోడౌన్‌ను ఆర్మూర్, బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకుడు శక్తి బుధవారం పరిశీలించారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన నాటి నుంచి ఇప్పటివరకు బాల్కొండ, ఆర్మూర్ సెగ్మెంట్లకు ఎంత పరిమాణంలో మద్యం అమ్మకాలు జరిగాయి, ఏ ప్రాంతాల్లో ఎక్కువ దిగుమతి చేసుకున్నారు, ఎన్నికల ప్రకటన వెలువడడానికి ముందు మద్యం అమ్మకాలు ఏ స్థాయిలో ఉన్నాయి తదితర వివరాలను ఎక్సైజ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మద్యం నిల్వల కేటాయింపులు, అమ్మకాల వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. పోలింగ్‌కు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లకు మద్యం పంపిణీ జరగకుండా నిఘా పెట్టాలని అన్నారు. సాధారణ సమయాల కన్నా ప్రస్తుతం పెద్ద మొత్తంలో మద్యం దిగుమతులు జరిగిన ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని నిఘా బృందాలతోపాటు సంబంధిత అధికారులకు సూచించారు. అబ్జర్వర్ వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్, సూపరింటెండెంట్ మల్లారెడ్డి ఉన్నారు.


NAMASTHE TELANGANA CLASSIFIEDS

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

CHANGE OF NAME

★ I, DANDUGULA RADHA, S/o. Narsimlu, R/o. 4-75/32, Thorthi, Yergatla, Nizamabad, T.S., have Changed My Name as PALLAPU NAVYA, W/o. Pallapu Mahesh.

NT-313003

CHANGE OF NAME

I, SHAIK ALLAODDIN, S/o. SHAIK CHOTEMIYA, H.No.2-103/10, Kammarpally, (D) Nizamabad. Changed my Name as SHAIK ALLAUDDIN.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.

"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-

GST వర్తించును

సెల్ : 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.